# BIOCHEMISTRY (2022 - 2023)



## బయోసైన్సెస్ రంగంలో విస్తృతావకాశాలు

**దిశ, చార్మినార్ :** బయోకెమిస్ట్రీ, న్యూట్రిషన్ తదితర బయోసైన్సెస్ రంగంలో విస్తృతమైన ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలున్నాయని విశాల్ మావూరి అన్నారు. మంగళవారం ప్రభుత్వ సిటీ కాలేజీలో బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ విభాగం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో వీశాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బర్కత్‌పురాలోని న్యూట్రివిండ్, న్యూట్రిలాన్స్ అకాడమీ వ్యవస్థాపకుడిగా ఉన్న విశాల్ క్లినికల్ న్యూట్రిషన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీలో అవకాశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ విభాగాలు వేర్వేరు ఒప్పంద పత్రాలపై సంతకం చేశాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.బాలభాస్కర్, బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ ఇన్‌చార్జి కె.సుమన యాదగిరి, బయోకెమిస్ట్రీ సహాయాచార్యులు సీహెచ్.విద్య తదితరులు పాల్గొన్నారు.

దిశ
Wed, 26 April 2023
https://epaper.dishadaily.com/c/72269417

# బయో సైన్సెస్ రంగంలో విస్తృతావకాశాలు

చార్మినార్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): బయో కెమిస్ట్రీ, న్యూట్రిషన్ తదితర బయో సైన్సెస్ రంగంలో విస్తృతమైన ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలున్నాయని న్యూట్రిలాన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు విశాల్ మావూరి అన్నారు. మంగళవారం ప్రభుత్వ సిటీ కాలేజీలో బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ విభాగం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో విశాల్ అతిథిగా పాల్గొన్నారు. బర్కత్‌పురాలోని న్యూట్రివిండ్, న్యూట్రిలాన్స్ అకాడమీ వ్యవస్థాపకుడిగా ఉన్న విశాల్ క్లినికల్ న్యూట్రిషన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్, ఫుడ్ సైన్స్, ఫుడ్ టెక్నాలజీలో అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థుల ప్రయోజనం కోసం న్యూట్రీవిండ్, న్యూట్రిలాన్స్ అకాడమీ సహకారంతో ఇంటర్న్‌షిప్‌లు, సర్టిఫికెట్ కోర్సులను నిర్వహించేందుకు బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ విభాగాలు వేర్వేరు ఒప్పంద పత్రాలపై సంతకం చేశాయి. ప్రిన్సిపాల్ డా.పి. బాల భాస్కర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బయోకెమిస్ట్రీ, అప్లైడ్ న్యూట్రిషన్ ఇన్‌చార్జి, శ్రీమతి కె.సుమన యాదగిరి, బయోకెమిస్ట్రీ సహాయాచార్యులు సీహెచ్. విద్య, విద్యార్థులు పాల్గొన్నారు.